# భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)

# కేంద్ర కమిటీ

తేది: 31 మార్చి, 2013

<u>పత్రికా ప్రకటన</u>

## ఝార్ఖండ్‌లోని ఛత్రా జిల్లా లకడ్‌బంధా హత్యాకాండను ఖండించండి!

## 2013 ఏప్రిల్ 16 నాడు భారత్ బంద్‌ను జయప్రదం చేయండి!!

2013 మార్చి 27 నాడు ఝార్ఖండ్ రాష్ట్రంలోని ఛత్రా జిల్లా కుందా పోలీస్ స్టేషన్ పరిధిలో గల లకడ్ బంధా గ్రామంలో అక్కడి ఎస్.పి. అనూప్ బిర్‌థారే నాయకత్వంలో పెద్ద సంఖ్యలో ఝార్ఖండ్ పోలీసులు, సీఆర్‌పీఎఫ్, కోబ్రా బలగాలు అత్యంత కుట్రపూరితంగా టీపీసీ(తృతీయ ప్రస్తుతి కమిటీ) గూండాలను ముందు పెట్టి ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఆ ఊరు వెళ్లిన భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) కార్యకర్తలు మరియు పిఎల్‌జిఎ బలగాలను నలువైపులా చుట్టుముట్టి దాడి చేశారు. ఆ దాడిలో కొద్ది మంది మా పార్టీ కార్యకర్తలు అమరులు కాగా, కొద్ది మందిని వాళ్లు తమ ఆధీనంలోకి తీసుకున్నారు. తమ ఆధీనంలోకి తీసుకున్న మా కామ్రేడ్స్‌ను చెప్పనలవికాని హింసా వేధింపులకు గురి చేశారు. వాళ్ల అవయవాలను కోశారు. రాళ్లతో వాళ్ల తలలు పగులకొట్టారు, గుండెలపై గురిచూసి కాల్చారు. వాళ్ల నోళ్లలో, తలపై తుపాకులు పెట్టి కాల్పులు జరిపి పాశవికంగా హత్య చేశారు. ఆ తర్వాత పోలీసులు తమ క్రూరత్వానికి టీపీసీని అడ్డు పెట్టుకొని మావోయిస్టులతో టీపీసీ వారికి జరిగిన కాల్పుల కట్టు కథను విడుదల చేశారు. పోలీసులు మా సహచరుల శవాలను, ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ కుట్రపూరిత హత్యాకాండను ఖండించాల్సిందిగా మేము, మా పార్టీ ప్రజలకు విజ్ఞప్తి చేస్తోంది.

ఛత్రా ఎస్‌పి నాయకత్వంలో ఝార్ఖండ్ పోలీసులు, సీఆర్‌పీఎఫ్, కోబ్రా బలగాలు కుట్ర పూరితంగా పది మంది మా కామ్రేడ్స్‌ను అంతమొందించడం ఇదేమీ కొత్త కాదు. అమెరికా సామ్రాజ్యవాదుల నిర్దేశకత్వంలో వాళ్ల నమ్మక బంట్లయిన సోనియా, మన్‌మోహన్, సుశీల్ కుమార్ శిండే, చిదంబరం, జయరామ్ రమేష్‌ల ముఠా మావోయిస్టు పార్టీ నాయకత్వంలోని విప్లవోద్యమాన్ని అంతమొందించడానికి అనేక కుట్రలు పన్నుతున్నారు. వాళ్లు కొనసాగిస్తున్న పాశవికమైన ఆపరేషన్ గ్రీన్‌హంట్ బహుముఖ దాడిలో ఇది ఒక భాగం. ఈ హత్యాకాండ వాళ్లు కొనసాగిస్తున్న ఎల్ఐసి విధానాలలో భాగంగానే జరిగింది. వాళ్లు స్పెషల్ పోలీసు ఆఫీసర్లను తయారు చేసుకొని తమ నాయకత్వంలో అనేక గూండా గ్యాంగులను ఏర్పర్చుకొని వారికి ఏకే-47 లాంటి అత్యాధునిక ఆయుధాలను అందజేస్తూ మావోయిస్టు విప్లవకారుల పైన, వాళ్ల సానుభూతిపరుల పైన దాడులను కొనసాగిస్తున్నారు. ఈ దాడులు ఒక చోట టిపిసి, జెపిసి(ఝార్ఖండ్ ప్రస్తుతి కమిటీ), ఝార్ఖండ్ లిబరేషన్ టైగర్స్, పీపుల్స్ లిబరేషన్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా లాంటి గూండా గ్యాంగుల ద్వారా పోలీసుల ప్రత్యక్ష మార్గదర్శకత్వంలో జరుగుతుండగా మరొకచోట సల్వాజుడుం పేరుతో ఇంకోచోట సేంద్ర పేరుతో, నాగరిక్ సురక్షా సమితి, గ్రామ రక్షా దళ్, శాంతి సేన, మహాత్మాగాంధీ తంటా ముక్తీ సంఘటన్,  భైరవ వాహిని లాంటి పేర్లతో దాడులు జరుగుతున్నాయి. టిపిసి, జెపిసి, జెఎల్‌టి, పిఎల్ఎఫ్ఐ మొదలైన హంతక ముఠాలు మరియు నాగరిక్ సురక్షా సమితి, గ్రామ రక్షా దళ్ లాంటి ప్రభుత్వ పెంపుడు సంస్థలు ఝార్ఖండ్‌లో చాలా క్రియాశీలకంగా పని చేస్తున్నాయి. ఇవి పోలీసుల మార్గదర్శకత్వం వాళ్ల పూర్తి అండదండలతో మావోయిస్టులకు వ్యతిరేకంగా వాటి కార్యకలాపాలు కొనసాగిస్తున్నాయి. 2013 మార్చి 27 నాడు టిపిసి వాళ్లతో జరిగిన ఎదురుకాల్పులుగా చెప్పబడుతున్న ఘటన నిజానికి పోలీసుల కుట్ర ఫలితమే.

ఈ రకంగా అమెరికా సామ్రాజ్యవాదులు మరియు వాళ్ల నమ్మకమైన దళారీలు సోనియా, మన్‌మోహన్, సుశీల్‌కుమార్ శిందే, చిదంబరం, జయరాం రమేష్‌ల ముఠా విప్లవోద్యమాన్ని నిర్మూలించే దృష్ట తలంపుతో ఆపరేషన్ గ్రీన్‌హంట్ పేరుతో కొనసాగిస్తున్న

అప్రకటిత యుద్ధం మావోయిస్టు విప్లవకారులు సహా పీడిత, తాడిత ప్రజానీకం పైన జరుగుతున్న పార్టీ నాయకత్వం, కార్యకర్తలు, విప్లవాభిమానులు మరియు సాధారణ ప్రజానీకం పై ఈ హత్యాకాండ కొనసాగుతోంది. ఛత్రలో జరిగిన మారణకాండ వాటి కొనసాగింపులో ఒక భాగమే. ఇంతేకాదు దీనికి కొద్ది ముందు మహారాష్ట్రలోని గడ్‌చిరోలి జిల్లా అహిరి తాలూకాలో గల గోవింద్‌గావ్‌లో అక్కడి ఎస్‌పి సువేజ్‌హక్ కుట్ర పూరితంగా జరిపిన దాడిలో జనవరి 19 నాడు ఆరుగురు విప్లవకారులను పోలీసులు హత్య చేశారు. ఆ తర్వాత మార్చి 8న ఛత్తీగఢ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లాలో పామేడ్ వద్ద గల కంచాల గ్రామంపై ఆంధ్ర గ్రేహౌండ్స్ బలగాలు స్థానిక పోలీసులతో కలిసి దాడి చేసి ఒక ఆదివాసీ మహిళా, పురుషున్ని బూటకపు ఎన్‌కౌంటర్ కాల్చి చంపి మావోవాదులు హతులు అయినట్లుగా ప్రకటించారు. అక్కడే నారాయణపూర్ జిల్లాలో మాందోడ గ్రామ యువకున్ని మార్చి 2 నాడు పట్టుకొని ఊరి ప్రజల ముందే బహిరంగంగా చంపివేసి మావోయిస్టుగా ప్రకటించారు.  ఇలాంటి అనేక ఘటనలు విప్లవోద్యమ ప్రాంతంలో ఎక్కడో ఒకచోట నిరంతరం పునరావృతం అవుతూనే వున్నాయి. వీటికి కొద్ది ముందు కామ్రేడ్ ఆజాద్, కామ్రేడ్ కోటేశ్వర్ రావుల హత్య, తూర్పు సింగ్‌భూమ్‌లోని గుడబందాలో జరిగిన కుట్రపూరిత మారణకాండ, ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లా సార్‌కెన్‌గూడలో జరిగిన మారణకాండ లాంటివి కొన్ని ఉదాహరణలు మాత్రమే.

గ్రీన్‌హంట్ బహుముఖ దాడిలో పోలీసులు కేవలం సాధారణ ప్రజలు, విప్లవకారులనే కాకుండా పౌర హక్కుల సంఘాల కార్యకర్తలను కూడా ఉపేక్షించడం లేదు. 2013 ఫిబ్రవరిలో ఒడిశాలో పౌరహక్కుల సంఘం కార్యకర్త దండపాణి మహంతిని పోలీసులు అరెస్టు చేసి అనేక తప్పుడు కేసుల్లో ఇరికించి తుదకు యు.ఎ.పి.ఎ.కింద అరెస్టు చేసి జైల్లో పెట్టారు. ఈరోజు దేశ వ్యాప్తంగా ముఖ్యంగా మావోయిస్టు విప్లవోద్యమ ప్రాంతాల్లో ప్రజల పైన భయంకర ఫాసిస్టు దాడులు కొనసాగుతున్నాయి. వీటికి వ్యతిరేకంగా యావత్తు ప్రజానీకం, విద్యార్థులు, మేధావులు, ప్రజాస్వామిక వాదులు ఎక్కడికక్కడే ప్రజా ఉద్యమాలను తీవ్రతరం చేయాల్సిందిగా మా పార్టీ విజ్ఞప్తి చేస్తోంది.

అమెరికా సామ్రాజ్యవాదులు మరియు వాళ్ల నమ్మకబంట్లయిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విప్లవోద్యమ నాయకులను, కార్యకర్తలను, విప్లవ సానుభూతిపరులను పాశవికంగా హత్య చేసినప్పటికీ విప్లవోద్యమాన్ని అంతమొందించాలనే వాళ్ల దుష్ట తలంపులు ఎన్నటికీ జయప్రదం కావు. తుదకు విప్లవ ప్రజానీకం వాళ్ల దుష్ట తలంపులన్నింటిని ఓడించి తీరుతారు. ఛత్రా లాంటి మారణకాండకు ఒడిగట్టిన హంతకులను, నేరస్తులను ఎన్నటికైనా విప్లవ ప్రజానీకం ప్రజా కోర్టులో విచారించి శిక్షించి తీరుతుంది. ప్రజల ప్రియతమమ నాయకుడైన కామ్రేడ్ ప్రశాంత్ సహా పది మంది వీరయోధుల హత్యలకు బదులు తీర్చుకుంటారు.

దేశవ్యాప్తంగా శత్రువు కొనసాగిస్తున్న బహుముఖ దాడులను వర్తమాన సామ్రాజ్యవాద, దేశ బడా బూర్జువా భూస్వామి పాలక వర్గాల సంక్షోభ పరిస్థితుల నుంచి వేరుచేసి చూడలేం. 2008 నుంచి కొనసాగుతున్న సామ్రాజ్యవాద ఆర్థిక, ద్రవ్య సంక్షోభం సమసిపోయే దారే లేకుండా పోయింది సరికదా అది దీర్ఘకాల స్వభావాన్ని సంతరించుకొంటున్నది. మనం దేశంలోని అత్యంత విలువైన ప్రకృతి సంపదలను కొల్లగొట్టుకపోయి తమ సంక్షోభ సుడిగుండంలోంచి బయట పడటానికి దోపిడీ పాలక వర్గాలు బహుముఖ దాడిని తీవ్రం చేస్తుండటంలో భాగంగానే ఈ హత్యాకాండ, హత్యాచారాలు పెచ్చరిల్లుతున్నాయి. దేశవ్యాప్తంగా అవినీతి కుంభకోణాలు రాజ్యమేలుతున్నాయి. ఈ అంతఃసంబంధాన్ని ప్రతీ ఒక్కరూ అర్థం చేసుకొని ఇక్కడ కొనసాగుతున్న విశాల ప్రజా పోరాటాలకు, ప్రజా యుద్ధానికి అండగా నిలువాలని నిజమైన ప్రజాస్వామిక ఉద్యమంలో భాగం కావాలని విశాల ప్రజారాశులకు మా పార్టీ విజ్ఞప్తి చేస్తోంది.

విప్లవాభివందనాలతో

Abhay

(అభయ్)

పత్రికా ప్రతినిధి

కేంద్ర కమిటీ

భా.క.పా.(మావోయిస్టు)